ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 09 మార్చి , 2026 | పేజీలు : 05

నూతన వధూవరులను ఆశీర్వదించిన సిపిఐ నేతలు పల్లా, నెల్లికంటి

ప్రజాపక్షం/మర్రిగూడ : మండలంలోని లెంకలపల్లి గ్రామంలోని ఎంఎఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన కొండోజు వారి వివాహ మహోత్సవానికి పలువురు ప్రజాప్రతి నిధులు, సిపిఐ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీనియర్ నాయకులు రత్నకర్‌రావు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు,బంధువులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదకరంగా పల్లె ప్రకృతి వనాలు

కలెక్టర్ బి.చంద్ర శేఖర్

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : పల్లె ప్రకృతి వనాలు శుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండే విధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ అన్నారు. ఆదివారం ఆయన నల్లగొండ మండలం, చందనపల్లి గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డులను సందర్శించారు.పల్లె ప్రకృతి వనంలో మంచి పూల మొక్కలు, నీడనిచ్చే చెట్లు ఇతర ఉపయోగకరమైన మొక్కలను పెంచాలని సూచించారు.గ్రామ ప్రజలు, పిల్లలు విశ్రాంతి తీసుకునేలా ప్రకృతి వనాన్ని అందంగా తీర్చిదిద్దాలన్నారు.అలాగే గ్రామంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్‌ను సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా డంపింగ్ యార్డ్‌లోనే వేయాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు కలిసి పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే గ్రామాలు మరింత అందంగా మారుతాయని అన్నారు.గ్రామపంచాయతీ సర్పంచ్, కార్యదర్శి ఉన్నారు.

మమతా సిల్క్ సెంటర్ ప్రారంభం

షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన హీరోయిన్ నిధి అగర్వాల్

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : సూర్యాపేట పట్టణంలోని ఎంజి రోడ్డులో వివాహ మహోత్సవం షాపింగ్ మాల్‌ను హరిహర వీరమల్లు, రాజాసాబ్ ఫేమ్ హీరోయిన్ నిధి అగర్వాల్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమెను చూసేందుకు జనం ఎగబడ్డారు. షాపింగ్ మాల్‌ను ప్రారంభించి అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. నాణ్యమైన చీరలను వినియోగదారులకి అమ్మి వారి మనసులను చూరకొనాలని ఆకాంక్షించారు. అధిక ధరలు ఉన్న చీరలను తక్కువ ధరలకు అమ్మడం మహిళలకు ఆనందమన్నారు. షాపింగ్ మాల్ నిర్వాహకులు శింగిరికొండ రవీందర్, వంశీలను ఆమె అభినందించారు. గత నాలుగు జనరేషన్‌లుగా మమతా సిల్క్ సెంటర్ పేరుతో చీరల షాప్‌ని ఏర్పాటు చేసి వినియోగదారుల మన్ననలు పొందిన వారు నూతనంగా షాపింగ్ మాల్ ద్వారా వ్యాపార పరంపర మరింత కొనసాగించాలని కోరారు.

మహిళా సంక్షేమానికి ప్రభుత్వ కృషి

ఎమ్మెల్యే బాలునాయక్

ప్రజాపక్షం/దేవరకొండ: మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎంఎల్ఎ నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని దుబ్బతండా, చింతబావి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొని, ఇంటి యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని గిరిజానగర్‌తండా, యల్లారెడ్డి బావి గ్రామంలో ఉపాధి హామీ పథకం ఎన్ఆర్ఈజిఎస్ కింద మంజూరు అయిన రూ. 10లక్షల నిధులతో గ్రామ మహిళా సమాఖ్య భవనాలకు శంకుస్థాపన చేశారు.

సూర్యతండా, దుబ్బతండా, చింతబావి, జిల్లెపల్లి, వెంకట్‌తండాలలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గిరిజానగర్ తండాలో నూతనంగా నిర్మించబోయే గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గౌరవ ప్రదమైన జీవనం కల్పించేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి అరుణసురేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాంసింగ్, డిఎల్‌పివో శంకర్, డిఈ నగేష్, తహశీల్దార్ మధుసూధన్‌రెడ్డి, ఎంపిడివో పార్వతి, ఎఇలు, మహిళా సంఘాల నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత స్వయం ప్రతిపత్తి సాధించాలి



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఆధారపడకుండా స్వయం ప్రతిపత్తి పై రాణించాలని ఎఐసిసి నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా వద్ద వినయ్ జిరాక్స్, ఆన్ లైన్ సర్వీస్‌ను డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాదితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలతోపాటు ప్రతి పనిని ఆన్‌లైన్ ద్వారా పొందుపరిచారని, జీవనోపాధికి ఆన్ లైన్ సర్వీస్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోతి గోపాల్‌రెడ్డి, కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, వెలుగు వెంకన్న, కోడి శిరీష శివ, చింతమళ్ళ రమేష్, ఆలేటి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

లింగమంతుల స్వామి జాతరకు భక్తుల వెల్లువ

ఎర్రబెల్లి వైపు వాహనాల రద్దీ.. డోల్ బాజాలతో తల్లి గంప వైభవం

ప్రజాపక్షం/నిడమనూరు: ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండవ అతిపెద్ద జాతరగా పేరుగాంచిన ఎర్రబెల్లి లింగమంతుల స్వామి జాతరకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. జాతర సందర్భంగా ఎర్రబెల్లి గ్రామానికి వచ్చే నాలుగు వైపులా ఉన్న రహదారులు వాహనాలతో కిక్కిరిసిపోయాయి. దూరదూర ప్రాంతాల నుంచి భక్తులు స్వామివారి దర్శనార్థం పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు.ఆదివారం సాయంత్రం సాంప్రదాయబద్ధంగా తల్లి గంప ప్రదర్శనను నిర్వహించి స్వామివారికి నైవేద్యం సమర్పించారు.యాదవులు సంప్రదాయ నృత్యాలతో లింగ లింగ అంటూ డోల్ బాజాల మోత మధ్య వైభవంగా తల్లి గంప ప్రదర్శన నిర్వహించారు. సాంప్రదాయం ప్రకారం ముందుగా ఎర్రబెల్లి గ్రామానికి చెందిన పెద్ద గొల్ల తల్లి గంపను సమర్పించిన తర్వాతనే మిగతా గ్రామాల యాదవుల గంపలు గుట్ట పైకి తీసుకెళ్లి స్వామివారి దర్శనం చేసుకోవాల్సి ఉంటుంది.ఇక సోమవారం తెల్లవారుజామున స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించనుండడంతో కళ్యాణాన్ని కన్నుల పండుగగా వీక్షించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.లింగమంతుల స్వామి స్మరణతో లింగ లింగ హోలింగ అంటూ ఎర్రబెల్లి వీధులు మారుమోగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మన్న వెంకన్న, ఎర్రబెల్లి సర్పంచ్ ఐతగోని మధు, మార్కెట్ చైర్మన్ అంతటి సత్యం,మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు ఉన్నం చిన్న వీరయ్య, ఊట్కూర్ మాజీ సర్పంచ్ నర్సింగ్ విజయ్, మేరెడ్డి వెంకటరమణ, ముంగి శివ మారయ్య పాల్గొన్నారు.

ప్రొఫసర్‌గా డాక్టర్ బెల్లి యాదయ్యకు పదోన్నతి

ప్రజాపక్షం/నకిరేకల్ : నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్యకు ప్రొఫసర్‌గా పదోన్నతి లభించింది. ప్రస్తుతం అసోసియేట్ ప్రొఫసర్‌గా కొనసాగుతున్న ఆయనను ప్రొఫసర్‌గా నియమిస్తూ ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఎ.దేవసేన శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. నకిరేకల్ మండలం పాలెం గ్రామానికి చెందిన యాదయ్య 1968 జూన్ 20న చంద్రసాయిలు దంపతులకు జన్మించారు. పాలెం ప్రాథమిక పాఠశాల, నోముల జెడ్పీ హైస్కూల్, నల్లగొండ గీతా విజ్ఞాన ఆంధ్ర కళాశాలలో చదువుకుని,అనంతరం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సాహిత్య పీఠం,రాజమండ్రిలో ఉన్నత విద్యను అభ్యసించారు. ఎం.ఏ (తెలుగు)లో ఫస్ట్ ర్యాంక్ సాధించి, ఎం.ఫిల్, పిహెచ్.డి పూర్తి చేశారు.1987లో నకిరేకల్ విజ్ఞాన విద్యామందిర్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా బోధనా జీవితాన్ని ప్రారంభించిన ఆయన, నాలుగు సంవత్సరాలు ప్రైవేట్ టీచర్‌గా,ఆరు సంవత్సరాలు ప్రైవేట్ లెక్చరర్‌గా,అనంతరం 27 సంవత్సరాలకు పైగా ప్రభుత్వ లెక్చరర్‌గా సేవలందించారు. ప్రస్తుతం నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధానాచార్యులుగా విధులు నిర్వహిస్తున్నారు. కవి,రచయిత ,కాలమిస్ట్‌గా కూడా గుర్తింపు పొందిన యా దయ్య పలు పత్రికల్లో సాహిత్య,సామాజిక, విద్యా అంశాలపై 295కుపైగా వ్యాసాలు రచించారు. ఆయన పర్యవేక్షణలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పలువురు పరిశోధకులు

పిహెచ్‌డి చేస్తున్నారు.సాహిత్య, విద్యా రంగాల్లో చేసిన కృషికి గుర్తింపుగా మయూరి కళాసమితి రాష్ట్రస్థాయి కవితా పోటీలో ప్రథమ బహుమతి (1992),ఆంధ్రభాషాభూషణ స్వర్ణపతకం (1994), రంజని కుందుర్తి అవార్డు (1997), జిల్లా ఉత్తమ అధ్యాపక అవార్డు (2002) తదితర పురస్కారాలు ఆయనకు లభించాయి. గోల్ సంస్థ ద్వారా పలు రాష్ట్రాల్లో విద్యాసంస్థల్లో ఉపన్యాసాలు ఇస్తూ విద్యా చైతన్యానికి కృషి చేస్తున్నారు.. ఆయన పదోన్నతి పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కస్టమర్లకు రుచికరమైన భోజనం అందించాలి : పూల వెంకటయ్య

ప్రజాపక్షం/నాంపల్లి : మండల కేంద్రంలోని నాంపల్లిలో ఆదివారం ఆద్యశ్రీ ఫుడ్ పాలసీ సెంటర్ను మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటల్‌లో కస్టమర్లకు రుచికరమైన భోజనం, టిఫిన్స్‌తో పాటు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా మంచి సేవలు అందించాలని హోటల్ యాజమాన్యాన్ని కోరారు. హోటల్ మేనేజ్‌మెంట్ సభ్యులు పోలగోని శ్రీనివాస్ గౌడ్, గజ్జల శివా రెడ్డి,ముమ్మడి కృష్ణారెడ్డి, పూదరి సైదులు, రాములు, కోట రఘునందన్, గిరిబాబు, ఉప సర్పంచ్ పానగంటి నిర్మల వెంకటయ్య గౌడ్, కిషన్, ఆనంద్, కర్నే యాదయ్య, గాదెపాక రమేష్, నెంబర్ రాములు, ఈద శేఖర్, గిరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో సమస్యల పరిష్కారం

ప్రజాపక్షం/దేవరకొండ : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పొడి చెత్త తడి చెత్త వేరు చేయడం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు పొడి చెత్త, తడి చెత్త వేరు చేయడం కార్యక్రమాన్ని ఆదివారం కట్టకొమ్ము తండా సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్ ప్రారంభించారు. ఇంటి వద్దనే చెత్తను వేరు చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడడం, గ్రామాన్ని శుభ్రంగా ఉంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. కంపోస్ట్ ఎరువుపై అవగాహన కల్పించారు. ద్వారా గ్రామంలో పరిశుభ్రత పెరగడంతో పాటు చెత్త నిర్వహణ సులభంగా అవుతుందని పర్యావరణ పరిరక్షణకు తొడ్పడుతుందని సర్పంచ్ జ్యోతి పాండునాయక్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మి గోవింద్, సెక్రటరీ శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచ్ దేవులనాయక్, రాజశేఖర్ పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

ప్రజాపక్షం/దేవరకొండ: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈనెల 16న జరిగే ఛలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి అన్నారు. ఈమేరకు ఆదివారం సిపిఐ పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథక కార్మికులు 20 సంవత్సరాలుగా సర్కారు బడిలో వంటలు వండుతున్నారని వారిని తొలగించి హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు ఇచ్చి సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని అమలు చేస్తామని చెప్పడం వారి పొట్ట కొట్టడమేనని గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు రూ. 10వేల వేతనం ఇస్తామని చెప్పి అవి అమలు చేయడం లేదని ప్రతి విద్యార్థికి వంట బిల్లు రోజుకు 25 రూపాయాల చొప్పున కేటాయించాలని కోడిగుడ్డు ప్రభుత్వమే సరఫరా చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ప్రతి పాఠశాలలో వంట గదులు నిర్మించాలని, ప్రతి పాఠశాలకు వంట గ్యాస్ సిలిండర్ ప్రభుత్వం సరఫరా చేసి వంట కార్మికులకు ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని పలు డిమాండ్ల సాధన కోసం ఈ నెల 16న ఇందిర పార్కు వద్ద జరిగే కార్మికుల ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ కోశాధికారి జూలూరు వెంకట్‌రాములు, మండల కార్యదర్శి మల్లయ్య, కార్మికులు మౌనిక, ముత్యాలమ్మ, శారద్గ, సైదమ్మ, వెంకటమ్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన ఫెనాల్టీని ఎత్తివేయాలి

ప్రజాపక్షం/సూర్యాపేట : జిల్లాలో ఉన్న డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై ప్రభుత్వం విధించిన 25 శాతం ఫెనాల్టీతోపాటు అదనంగా 12 శాతం వడ్డీని ప్రభుత్వం ఎత్తివేయాలని రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కొండమీది గోవింద రావు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం లేకపోవడం వల్లనే జిల్లాలోని కొందరు మిల్లర్లు ప్రభుత్వానికి అందించే సిఎంఆర్ రైస్ తగిన సమయంలో అందించకపోవడం వల్ల అధికారులు వాటిని డిఫాల్ట్ లిస్టులో ఉంచడమే కాకుండా సంబంధిత శాఖ అధికారులు కేసులు పెడతామంటూ బెదిరిస్తున్నారని వాపోయారు. ఇలా బెదిరించడం వల్ల గత మూడు రోజుల క్రితం కరీంనగర్ జిల్లాకు చెందిన మిల్లర్ తణుకు సురేష్ భార్య స్వప్న భయపడి ఆత్మహత్య చేసుకుందని ఆరోపించారు. రైతులకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా మిల్లర్ వ్యవస్థ ఉందన్నారు. అందుకోసం ప్రభుత్వం మరోమారు ఆలోచించి డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25 శాతం ఫెనాలి

టితోపాటు 12 శాతం వడ్డీని ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. తమకి కూడా గత 12 ఏండ్లుగా కస్టోడియన్ చార్జీలు, డ్రైయేజ్ చార్జీలు, మిల్లింగ్ చార్జీలు, ట్రాన్‌పోర్ట్ చార్జీలు, ఎఫ్ఆర్‌కె మిక్సింగ్ చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వాలు మిల్లర్లపై ఫెనాల్టీ వేసినట్లుగా మాకు ఇవ్వాల్సిన బకాయిలను కూడా ఫెనాల్టీతో కలిపి ఇస్తారా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా స్వప్న మృతి పట్ల మిల్లర్లు సంతాపం ప్రకటించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు అనూప్ రెడ్డి, శంకర్ రావు, సైదులు, రంగిశెట్టి నరసింహ రావు, శంకర్, రాజేష్ పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలోమహిళల పాత్ర అపారం

ప్రజాపక్షం/నాంపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళా నాయకులు కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.మహిళలు కుటుంబాల నిర్మాణంలోనే కాకుండా దేశాభివృద్ధిలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం కార్మిక మహిళల హక్కుల కోసం జరిగిన ఉద్యమాల ఫలితమని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నక్క చంద్రశేఖర్,ఉపసర్పంచ్ పానగంటి నిర్మల వెంకటయ్య గౌడ్, బీసీ సంఘం అధ్యక్షురాలు బిరుదోజు యాదమ్మ,ఐకేపీ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వీరమల్ల శైలజతో పాటు ఆశా వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

99 రోజుల ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయండి: ఆర్‌డిఓ అశోక్

ప్రజాపక్షం/నకిరేకల్(శాలిగౌరారం) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నల్లగొండ ఆర్‌డిఓ వై.అశోక్ రెడ్డి అన్నారు.మండల పరిధిలో ని మాదారం కలాన్‌లో ఆదివారం పరిశుభ్రత కార్యక్రమాలలో భాగంగా స్థానికులకు తడి,పొడి చెత్త వేర్వేరుగా వేరు చేసి ఇవ్వాల్సిన అవసరం పై అవగాహన కల్పించారు.పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను దూరం చేసుకోవచ్చని తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలందరి సమన్వయం తో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోటకూరి పరశురాం,ఉప సర్పంచ్ అంబాలహరీష్,కార్యదర్శి బండారు శివ కుమార్,అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యులు కీలక భాగస్వాములు

ప్రజాపక్షం/చివ్వెంల : వార్డు సభ్యులు గ్రామాభివృద్ధిలో కీలక భాగస్వాములని ఎంపిడిఓ చక్రాల సంతోష్‌కుమార్ అన్నారు. మండలంలోని 10 గ్రామాల నూతన వార్డు సభ్యులకు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 పై నిర్వహిస్తున్న మొదటి బ్యాచ్ 5 రోజుల శిక్షణ ముగింపు సందర్భంగా వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేసి ఆయన మాట్లాడారు. చట్టంపై పూర్తి అవగాహన ఉన్నప్పుడే పారదర్శకమైన పాలన సాధ్యమవుతుందన్నారు. నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి ఆదర్శ గ్రామాల నిర్మాణానికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ, సూపరింటెండెంట్ విజయలక్ష్మి , సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ నాయుడు, మల్లేష్, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కౌన్సిలర్ సునీల్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రూపొందించిన ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వార్డులో నెలకొన్న మౌలిక సమస్యలైన పారిశుద్ధ్యం, కాలువల పరిశుభ్రత, నల్లా కనెక్షన్ల పునరుద్ధీకరణ, ప్రజలకు ఇబ్బందిగా ఉన్న చెట్లు, మొక్కలు తొలగించుట తదితర సమస్యల పరిష్కారం లక్ష్యంగా ఈ 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం ఉంటుందన్నారు. వార్డులో ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కాల్వలు శుభ్రంగా ఉండి నీరు నిలవకుండా ఉంటే దోమల నివారణ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చాడ పాపిరెడ్డికి సన్మానం

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ఈనెల 1న మెఘ హెల్పింగ్ ఫౌండేషన్, మేఘ ఈవెంట్స్ హైదరాబాద్ వారిచే ఉగాది సందర్భంగా గోల్డెన్ నంది అవార్డు పొందిన యోగ గురువు చాడ పాపిరెడ్డికి ఆదివారం సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం సాధకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు నాకు రావడం ఎంతో బాధ్యతను పెంచిందన్నారు. ఇంకా మునుముందు ఎంతో మంది యోగా నేర్చుకునే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడారి సరళ, శ్రీపాద భాస్కరచారి, కట్టెకోల పూర్ణచంద్రరావు, గోరెంట్ల శ్రీనివాస్, సుధాకర్, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలువలకు మరమ్మతులు నిర్వహించి నీటిని అందించాలి : సిపిఐ

ప్రజాపక్షం/గుండాల : యాదాద్రి భువనగిరి గుండాల మండలంలోని అన్ని గ్రామాలకు నవాబు పేట రిజర్వాయర్ ద్వారా నీటిని అందించాలని, నవాబు పేట రిజర్వాయర్ నుండి నీటిని వదిలి రెండు నెలలు గడుస్తున్నా నేటికి కొన్ని గ్రామాలకు నీరు అందకపోవడం వలన రైతులు వేసి పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ నవాబుపేట రిజర్వాయర్ ద్వారా నీటిని విడుదల చేసిన అసంపూర్తిగా ఉన్న కాలువలను పూర్తి చేయకపోవడం ద్వారా నీరు వదిలిన కొన్ని గ్రామాలకు మాత్రమే నీరు అందడంతో మిగిలిన గ్రామాల రైతులు నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. ఒక పక్క అసంపూర్తిగా ఉన్న కాల్వలు, మరొపక్క రైతులు కాలువకు అడ్డంగా కట్టలు కట్టి బోర్ల ద్వారా నీటిని తరలిస్తుండడం ద్వారా తీవ్ర నీటి కొరత ఏర్పడుతుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎంఎల్ఏ, అధికారులు స్పందించి కాలువను పూర్తి స్థాయిలో మరమ్మతులు నిర్వహించి చివరి గ్రామం వరకు నీటిని అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మహిళా దినోత్సవ కానుకగా జానకి రెడ్డి నియామకం

ప్రజాపక్షం/నందికొండ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా సీనియర్ ఉద్యమకారిణి జానకి రెడ్డిని నియమించినట్లు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ ప్రకటించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అణచివేతలు, అక్రమ కేసులను లెక్కచేయకుండా ధైర్యంగా పోరాడిన నాయకురాలు జానకి రెడ్డి అని ఆయన కొనియాడారు. ఆమె నాయకత్వంలో ఫోరం మరింత బలోపేతం అవుతుందని, ఉద్యమకారులను ఏకం చేసి హక్కుల సాధనకు కృషి చేస్తామని తెలిపారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

మహిళా సాధికారతతోనే సమాజ అభివృద్ధి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : మహిళా సాధికారత లేకుండా సమాజ అభివృద్ధిని ఊహించలేమని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కన్వీనర్ గిరి రమ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో సంఘం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గిరి రమ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అమోఘమని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి మహిళల భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు.మహిళలపై జరుగుతున్న వివక్ష, హింసలను నివారించేందుకు సమాజంలోని ప్రతి వర్గం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళల రక్షణ కోసం రూపొందించిన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టల సుజాత, మేనగర్ వల్లి, మేఘావత్ సక్రిక్,హైమావతి రజిత, చింత ధనలక్ష్మి,చలమల శ్రావణి, శ్రీదేవి, సౌజన్య,చిత్రం రజిత పాల్గొన్నారు.

వివిధ రంగాల మహిళలకు సత్కారం

ప్రజాపక్షం/నల్లగొండ(తిప్పర్తి): మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ శ్రీమతి బద్దం రజిత సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా వార్డు సభ్యులు,అంగన్వాడీ, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ మహిళా పారిశుద్ధ్య సిబ్బంది, హెల్త్ వర్కర్లు, సమ భావన సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచ్ రజిత వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను శాలువాలతో సత్కరించి మెమెంటోలు అందజేశారు. పారిశుద్ధ్య కార్మికులకు చీరలు బహూకరించారు. సర్పంచ్ రజిత మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా సమాజంలోని అన్ని రంగాల్లో ముందంజ వేయాలని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారని,చట్టసభల్లో మహిళల రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సుధీర్, మాజీ సర్పంచ్ రొట్టెల రమేష్, జాకటి మోష, కాంగ్రెస్ నాయకులు ఆది మూలం ప్రశాంత్ పాల్గొన్నారు.

పల్లెపహాడులో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/నల్లగొండ (నార్కట్‌పల్లి) : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పల్లెపహాడుగ్రామంలో సర్పంచ్ సంగిశెట్టి రాణమ్మ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సర్పంచ్ సంగిశెట్టి రాణమ్మ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. మహిళలు తమ సమస్యలను ధైర్యంగా ముందుకు వచ్చి చెప్పాలని, స్వయం సమృద్ధి సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.కార్యక్రమంలో మహిళలు తమ అభిప్రాయాలు, సమస్యలను పంచుకున్నారు. అనంతరం ఆటపాటలు, వినోద కార్యక్రమాలు నిర్వహించి మహిళల్లో ఉత్సాహాన్ని నింపారు. పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేశారు.మహిళా దినోత్సవ కానుకగా కల్మకోలు భారతమ్మ,శ్రీనివాస్ రెడ్డి గ్రామానికి సౌండ్ బాక్స్‌ను అందజేశారు.గ్రామ ప్రజలు వారి సేవను అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు,వార్డ్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌పివి వ్యాక్సిన్‌తో కేన్సర్ నుంచి రక్షణ

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు 14 నుంచి 15 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్‌పీవీ (HPV) వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ కేంద్ర ఆస్పత్రిలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డితో కలిసి బాలికలకు టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొదటి దశలో 21 వేల మంది బాలికలను గుర్తించినట్లు తెలిపారు. తల్లిదండ్రుల సమక్షంలో టీకా వేయించడం జరుగుతుందని చెప్పారు. హెచ్‌పివి వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల భవిష్యత్తులో సర్వైకల్ క్యాన్సర్ నుంచి రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, పీహెచ్‌సీ కేంద్రాల్లో ఈ వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తామని తెలిపారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బాలికలు ముందుజాగ్రత్తగా ఈ టీకా తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ అధికారి వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ నగేష్, ఆర్ఎంఓమహేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,కార్పొరేటర్లు నాగలక్ష్మి,వేణుగోపాల్ రెడ్డి, అల్లి సుభాష్,డాక్టర్ పుల్లారావు డాక్టర్ రమేష్ పాల్గొన్నారు.

విద్యుత్ బస్సులు - ఆర్‌టిసి - ఉద్యోగులు ప్రజలపై ప్రభావం

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : విద్యుత్ బస్సులు ఆర్‌టిసి ఉద్యోగులు ప్రజలపై ప్రభావం అనే అంశంపై ఈనెల 12న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని టిఎస్ఆర్‌టిసి స్టాఫ్, వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ కోరారు. ఆదివారం పట్టణంలోని డిపో ముందు సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. విద్యుత్ బస్సుల వల్ల కార్మికుల ఉద్యోగ భద్రత కరువైందన్నారు. ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని, పర్యావరణ పరిరక్షణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థ ఆర్‌టిసిని కార్పోరేట్ చేతుల్లోకి పెట్టే పరిస్థితి ఉందన్నారు. ఎంవి యాక్ట్ 2019 ద్వారా ప్రైవేటు అక్రమ రవాణా విపరీతంగా పెరిగిందని వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. పులి మీద పుట్రలా ఇప్పుడు విద్యుత్ బస్సుల విధానంతో ఆర్‌టిసి, ప్రజలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉత్పన్నమైందన్నారు. ఈ అంశాలపై జరిగే సదస్సుకు ఆర్‌టిసి కార్మికులు, మేధావులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పిచ్చయ్య, రవి, భాను, పూర్ణచందర్, సైదులు, నరసింహ, మధుసూదన్, శ్రీలత పాల్గొన్నారు.

మహిళలకు క్రీడా పోటీలు

ప్రజాపక్షం/నలగొండ టౌన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలంలోని షాపెల్లి ఉన్నత పాఠశాలలో మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించారు.ఈకార్యక్రమానికి ఐఎన్‌టీయూసీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గోలి శ్రావణి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోటీల్లో విజయం సాధించిన మహిళలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు నేడు విద్య, ఉద్యోగం, క్రీడలు తదితర అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వాలు కూడా వివిధ అవకాశాలు కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, గెలుపుఓటములను సమానంగా స్వీకరించి జీవితంలో ముందుకు సాగాలని మహిళలకు సూచించారు.ఈ కార్యక్రమంలో షాపెల్లి గ్రామ సర్పంచి ఎరుపుల మంజుల, హై స్కూల్ ప్రిన్సిపాల్ బకరం కవిత, వి.బి.కే ఉడతల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : అనుమానం పెనుబూతంగా మారి భర్త మద్యం మత్తులో భార్యను హత్య చేసిన సంఘటన ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్న జమ్ముల శ్రీను పుష్పలతలు ఇరువురు రోజువారి కూలీ (టైల్స్ వర్క్) పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. గత కొంత కాలంగా భార్యపై అనుమానంతో తరచూ గొడవ పడుతుండేవారు. శనివారం రాత్రి మద్యం సేవించి భర్యతో గొడవ జరగగా భర్త శ్రీను కోపంతో పుష్పలత (45) తలపై కర్రతో గట్టిగా మోదడంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలింది. దీంతో భయపడిన భర్త శ్రీను ఆదివారం తెల్లవారుజామున పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమార్తెకు వివాహం జరుగగా, కుమారుడు ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆసుప్రతికి తరలించి, కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు జరుపుతున్నట్లు వన్ టౌన్ ఎస్ఐ మహేంద్రనాథ్ తెలిపారు.

వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

ప్రజాపక్షం/గుండాల: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం తుర్కలషాపురం గ్రామానికి చెందిన గోపాల మిత్ర జిల్లా అధ్యక్షులు వంగూరి గోవింద్ కుమారుని వివాహం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి ఆలేరు మాజీ ఎంఎల్ఏ గొంగిడి సునిత, బూడిద బిక్షమయ్య గౌడ్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో బంధుమిత్రులు, నాయకులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

ప్రజాపక్షం/మిర్యాలగూడ: పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, సమాఖ్య నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ డి.శాంతి, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి ఎస్‌కె.షమీమ్‌లు మాట్లాడుతూ నేటికీ భారతదేశంలో ఏదో ఒక మూలన మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతూనే ఉన్నాయన్నారు. వీటిని అరికట్టడంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. అనంతరం మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించి కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి ఎర్రబోతు పద్మ, ఎర్ర ప్రమీల, రత్నకుమారి, లింగంపల్లి లక్ష్మమ్మ, జ్యోతి, లక్ష్మమ్మ, సైదమ్మ, నర్సమ్మ, నర్మద, యాదగిరి, జగన్ పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్‌లో బిసి మహిళలకు సబ్ కోటా ఉండాల్సిందే

మహిళా రిజర్వేషన్లలో బిసి మహిళలకు సబ్ కోటా ఉండాల్సిందేనని బిసి జెఎసి రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలోని రైతు వేదికలో మహిళా నాయకురాలు బంటు కవిత, చిత్రం ఉమా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు బిసి జెఎసి రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్ హాజరై మహిళలను శాలువాలతో, మెమెంటోలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. మహిళలు బలపడితేనే కుటుంబాలు బాగుపడ్తాయని, మహిళ లేనిదే సమాజ మనుగడ లేదని అన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, మొండికత్తి లింగయ్య, నాగేశ్వర్‌రావుయాదవ్, చేగొండి మురళీ, సురేష్, శ్రీదేవి, అరుణ, ఝాన్సీ, మంజుల, లీలా, సైదమ్మ, దుర్గా భవాని, జానకమ్మ, శాంత తదితరులు పాల్గొన్నారు.

క్రోదాడ రూరల్ : మండలంలోని తొగర్రాయి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం మహిళా నాయకురాలు వెలది పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీల మెట్లుగా పనిచేస్తున్న మహిళలను ఆమె ఘనంగా సన్మానించారు. అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకుని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ మహిళా కూలీలు, మెట్లు పాల్గొన్నారు.

అర్వపల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని రామన్నగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం స్థలదాత, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మోర ఆనంద, మహిళా ప్రజాప్రతినిధులు మాగి మీనాక్షి, ముచ్చపోతుల సరిత, తవిటి శారద, ముధావత్ స్రవంతి, అంగన్‌వాడీ టీచర్ రామసాని విజయ, ఆశా కార్యకర్త గంట జయమ్మను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగంపల్లి రవీందర్, వార్డు సభ్యులు తవిటి సైదులు, ముధావత్ తనేష్, నాయకులు పాల్గొన్నారు.

మోతె : సమాజ నిర్మాణానికి మహిళలు తొలిమెట్టు అని ఎఎస్ఐ శ్రీరాములు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీసులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్స్ రేఖ, విజయ, సిబ్బంది శ్రీకాంత్, షరీఫ్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని లక్ష్మీ దేవికాల్వ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో హిమాలయ ఆసుపత్రి, శ్రీనేత్రాలయ కంటి ఆసుపత్రి సౌజన్యంతో మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈశిబిరంలో గుండె, కంటి, షుగర్, బిపి పరీక్షలు ప్రజలకు ఉచితంగా చేసి మందుల ఇచ్చారు. ఈ వైద్యశిభిరంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వల్లంభట్ల రమాదేవి, మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంభట్ల పూర్ణచందర్ రావు, ఉపసర్పంచ్ కంబాల వీరయ్య డాక్టర్లు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని కోతులాపురం గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కురుమిద్దె వినోద శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు ఐక్యంగా ముందుకు సాగి ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. మహిళ వార్డు సభ్యులకు మహిళా సంఘాల సభ్యులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొట్ట నరసింహ, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

త్రిపురారం: ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని త్రిపురారం ఉపసర్పంచ్ అనుముల నాగమణి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మహిళలు కేకలు చేసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అనుముల పద్మ,ధనలక్ష్మి, శైలజ, ఇంద్ర, పద్మ తదితర మహిళలు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: మహిళ లేనిదే సమాజ, మానవ మనుగడ లేదని సామాజికవేత్త , పాస్టర్ ధీరావత్ హన్యానాయక్ అన్నారు. విశ్వాస పరిచర్య ప్రార్థనా మందిరంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణి చేసి మాట్లాడారు. మహిళలపై నేటికీ వివక్షత కొనసాగుతుండడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో రమాబాయి, సుధారాణి పాల్గొన్నారు. సన్మానించి మాట్లాడారు. మహిళలను ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ ఫారుక్, రమాదేవి నాగరాజు, చిలకమ్మ, మన్నెమ్మ, శ్రీలత, జానీబేగం, మాధవి, కృష్ణవేణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఎస్ఐ ఈట సైదులు మహిళా కానిస్టేబుళ్లు రేణుక, రమణలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు గోపి ప్రవీణ్ కుమార్, మహేష్, అన్వర్ ఉన్నారు.

సూర్యాపేట టౌన్ : సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర మరువలేనిదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను ఆయన సన్మానించి మాట్లాడారు. కుటుంబం నుండి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళలు అద్భుతంగా రాణిస్తున్నారని కొనియాడారు. మహిళల గౌరవం కాపాడే సమాజమే అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళల శక్తి, ధైర్యం, సేవా భావం సమాజానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌పి మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, జిల్లా అధ్యక్షురాలు కొన్నె మంజుల గౌడ్, వర్రె కవిత, నారాయణదాసు కవిత, దీపమాల, నాగమణి పాల్గొన్నారు.

సూర్యాపేట టౌన్: మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వార్డు కౌన్సిలర్ షేక్ మన్సూర్ బీ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 36వ వార్డులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వార్డుకు చెందిన మహిళలను, పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా

అడ్డగూడూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అడ్డగూడూరు మండల కేంద్రంలోని సంఘ బంధం ఆఫీసులో యాక్సెస్ టు జస్టిస్ వారి సౌజన్యంతో 'స్కోప్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ వి.సోమనర్సయ్య మండల పరిధిలోని సంఘ బంధం సభ్యులకు అవగాహన కల్పిస్తూ సమాజంలో మహిళలందరూ మహిళా సాధికారత సాధించాలంటే అన్ని రంగాలలో ముందుండాలని, మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. మండల కోఆర్డినేటర్ కె.యాదగిరి మాట్లాడుతూ సమాజంలో ఏ అవసరం వచ్చినా లీగల్ పరంగా 15100కి కాల్ చేయండి అని చెప్పారు. మండల ఏపీఎం ఎస్ కలమ్మ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సంఘమిత్ర సభ్యులు పసునూరి లక్ష్మి, బొమ్మగాని లక్ష్మి, అల్లే కల్పన తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తుర్కపల్లి మండలంలోని ఇబ్రాహింపురం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ మన్నెపు రజిత తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మన్నెపు రజిత మాట్లాడుతూ యత్ర నార్యంతు పుజ్యంతే రమంతే తత్ర దేవతా, స్త్రీ ఎక్కడ గౌరవించబడుతుందో అక్కడ దేవతలు ఉంటారని అన్నారు. గ్రామంలో ప్రజాప్రతినిధులుగా విజయం సాధించిన మహిళలు, పలు విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళలను సగర్వంగా శాలువాలతో సత్కరించి మహిళల గొప్పతనం గురించి,సాధించాల్సిన హక్కుల గురించి తెలిపి గ్రామ.మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు పండుగ పద్మ, బూర్గు జ్యోతి, బత్తుల అనిల్ కుమార్, ఆశ వర్కర్లు నాగారం మంగ, అంగన్ వాడి టీచర్లు ఎడ్ల రజిత, మెండు రమాదేవి, ఎర్ర కావేరి మహిళ సంఘం నాయకులు యండి హుస్సేన గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమస్యలపై సమైక్యంగా ఉద్యమించాలి

యాదగిరిగుట్ట : మహిళలు తమ హక్కుల సాధన కోసం, ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సమైక్యంగా ఉద్యమించాలని మున్సిపల్ చైర్పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మున్సిపల్ పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వాణి భరత్ గౌడ్ను మహిళా సమాఖ్య సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మతో కలిసి మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లవుతున్నా మహిళా సమస్యలు నేటికీ అపరిష్కృతంగానే ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామి కళ్యాణం

ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ : మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు రాయినిగూడెం శ్రీవేంకటేశ్వర ఆలయంలో ఆదివారం స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ వేంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని కనుల వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పాల్గొని వారు మాట్లాడారు. 50 సంవత్సరాల నుండి ఇంత వరకు ఈ దేవాలయంలో కళ్యాణం జరగలేదని, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ ఎల్గూరి ఇంద్ర, వీరయ్య, దాతల సహకారంతో ఇంత ఘనంగా కళ్యాణం నిర్వహించడం అభినందనీయమన్నారు. పరిసర ప్రాంతాల నుంచి అధికంగా భక్తులు తరలిరావడంతో ఆలయం గోవింద నామస్మరణతో మార్మోగింది. స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఉత్సవమూర్తులను వార్డు పూరవిధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో వినాయక్ రెడ్డి, నంద్యాల ప్రేమ్ కరణ్ రెడ్డి, సోమిరెడ్డి రాంరెడ్డి, కౌన్సిలర్ కొనంత రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం

భువనగిరి : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఉదయం 10:30లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు మానేపల్లి రామారావు, మురళీ కృష్ణ, గోపీకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు మానేపల్లి రామారావు, మురళీకృష్ణ, గోపీకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పది రోజుల్లో కూతురు పెళ్లి నిశ్చితార్థం.. గుండె పోటుతో తండ్రి మృతి

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : మరో పది రోజుల్లో కూతురు పెళ్లి నిశ్చితార్థం అంతలోనే తండ్రి గుండెపోటుతో ఆకస్మిక మరణంతో కుటుంబంలో కన్నీటి విషాద నేర్పిన సంఘటన పోచంపల్లి మండలం దంతూరు గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గ్రామ మాజీ ఉపసర్పంచ్ బోదాసు శ్రీనివాస్(47) శనివారం ఇంటి వద్ద ఉండగా సడన్‌గా రాత్రిలో నిద్ర సమయంలో గుండెపోటు రావడంతో వెంటనే ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఇతనికి కుమారుడు కూతురు ఉన్నారు. ఈనెల 17న కూతురు నిశ్చితార్థం పెట్టుకొని పెళ్లికి అంత సిద్ధం చేసుకున్న సమయంలో తండ్రి అకాల మరణంతో ఆ ఇంట్లో కన్నీటి విషాదం అలుముకుంది.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాపక్షం/గుండాల: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం కేంద్రానికి చెందిన మాదరబోయిన బిక్షమయ్య ఇటీవల మరణించడంతో ఆదివారం ఆయన కుటుంబానికి భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 19వేలు ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా...

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి పాలన, 99 రోజుల ప్రణాళిక, ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామ గౌరవ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి తడి చెత్త పొడి చెత్త సేకరణ, ప్లాస్టిక్ నిషేధం, పరిసరాల పరిశుభ్రత, తదితర విషయాల పట్ల గ్రామ ప్రజలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సామాజిక వేత్త డా,ర్యాకల శ్రీనివాస్, ఉప సర్పంచ్ వరిగంటి క్రిష్ణ, పంచాయతీ కార్యదర్శి నరేందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని యాదగిరిగుట్ట క్షేత్రంలో నిర్వహించిన గిరి ప్రదక్షిణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వైకుంఠ ద్వారం వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, వేలాది మంది భక్తులతో కలిసి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ చేసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై, ముఖ్యంగా ఆలేరు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గిరి ప్రదక్షిణను విజయవంతం చేశారు.

చెత్త వేర్వేరుగా ఇవ్వాలి

చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్కాది

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఇంటి నుంచి చెత్తను వేర్వేరుగా వర్గీకరించి ఇవ్వాలని మున్సిపల్ చైర్‌పర్సన్ నివేదిత లక్కాది కోరారు. ఆదివారం స్థానిక 46వ వార్డులో ఇంటింటికి వ్యర్థాల సేకరణ, చెత్తను సిగ్రిగేషన్ విధానంలో ఎలా అందజేస్తున్నారో ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలుపై స్థానిక నివాసితులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతకు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమన్నారు. ఇంటి వద్దే తడి, పొడి చెత్తను వేర్వేరుగా వర్గీకరించి మున్సిపల్ కార్మికులకు అందజేస్తే వ్యర్థాల నిర్వహణ సులభమవుతుందన్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మహిళా దినోత్సవం సందర్భంగా చైర్మన్‌కి వార్డులోని చిన్నారి గ్రీటింగ్ కార్డు ఇచ్చి శుభాకాంక్షలు తెలపడం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఇఇ కిరణ్ కుమార్, శానటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధే దేశాభివృద్ధి

ప్రజాపక్షం/మర్రిగూడ : గ్రామాల అభివృద్ధి జరిగినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఏబీవీపీ పూర్వ జాతీయ అధ్యక్షులు పి.మురళి మనోహర్ అన్నారు. గ్రామభారతి ఆచార్య నాగార్జున బాలుర ఆవాసం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 19వ వార్షికోత్సవం మరియు గ్రామ గౌరవ సభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యలో మరియు ఇతర రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే గ్రామ అభివృద్ధి, విద్య, సామాజిక సేవలలో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖులను గ్రామ గౌరవంగా సత్కరించారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత సుఖవాసి హరిబాబు,గ్రామభారతి ప్రాంత అధ్యక్షురాలు సూర్యకళ,గ్రామ సర్పంచ్ సిరీష లోకేష్ గౌడ్, ఉపసర్పంచ్ మహేశ్వరం రమేష్,విజయ రామారావు, జగత్ రెడ్డి, గ్రామభారతి అధ్యక్షులు పండరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో సమస్యల పరిష్కారం

ప్రజాపక్షం/దేవరకొండ : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పొడి చెత్త తడి చెత్త వేరు చేయడం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు పొడి చెత్త, తడి చెత్త వేరు చేయడం కార్యక్రమాన్ని ఆదివారం కట్టకొమ్ము తండా సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్ ప్రారంభించారు.

ఇంటి వద్దనే చెత్తను వేరు చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడడం, గ్రామాన్ని శుభ్రంగా ఉంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. కాంపోస్ట్ ఎరువుపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమం ద్వారా గ్రామంలో పరిశుభ్రత పెరగడంతో పాటు చెత్త నిర్వహణ సులభంగా అవుతుందని పర్యావరణ పరిరక్షణకు తొడ్పడుతుందని సర్పంచ్ జ్యోతి పాండునాయక్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీ గోవింద్, సెక్రటరీ శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచ్ దేవులనాయక్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవంతో కూడిన నివాసాన్ని అందించడమే ప్రభుత్వ ప్రధాన ఆశయమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట మండలం రామాజిపేట గ్రామంలో లబ్ధిదారులు కోల మాధవి మల్లేష్ గౌడ్ దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి సామూహిక గృహప్రవేశాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద వాడికి సొంత ఇల్లు ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తోందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజల ఆశయాలకు అనుగుణంగా, వారి సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తమ సొంతింటి కల నిజం కావడంతో లబ్ధిదారులు మాధవి మల్లేష్ గౌడ్ దంపతులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తాడూరి వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన పటేల్

ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ : మండలంలోని బాలెంల గ్రామానికి చెందిన తాడూరి వెంకన్న సతీమణి తాడూరి భాగ్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం దశదిన కర్మ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.